بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 1.9.2017 (TELUGU)**

## అల్లాహ్ తఆలా కృపానుసారము జల్స (సభ) అనేకుల మనసులకు స్పష్టత కలిగించును, చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయును. ఇస్లాం నిజమైన చిత్రమును ప్రజలకు చూపును. ఈ శుభములను అల్లాహ్ తఆలా ఎల్లకాలం కొనసాగించుగాక!

## ఆగస్టు 2017లో జరిగిన వార్షిక సభ జర్మనీ విశ్వాస, స్ఫూర్తిదాయ ప్రస్థావన

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 1.9.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డెన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

ఎమ్.టి.ఏ. ద్వారా అల్లాహ్ తఆలా తన కృపానుసారము జమాఅత్‌ను ఎలా ఏకము చేయుచు వార్తలు తెలుపుచున్నాడనగా వర్తమాన ఖలీఫా పర్యటనలు, జమాఅత్ కార్యక్రమాలు, వార్తలను వినుటకు సదీర్ఘ కాలం నిరీక్షణ చేయుచు జమాఅత్ పత్రికలు, వార్తా పత్రికల కొరు ఎదురుచూడల్సిన అవసరం లేదు. వెంట వెంటనే ప్రతి వార్త అందుచున్నది.

కొద్ది రోజుల క్రితం జర్మనీ సభ జరిగిన విషయం అందిరికి తెలిసినదే. దీని గురించి ప్రజలు నాకు వ్రాశారు. నేనెక్కడికి వెళ్లినా అక్కడి గురించి ప్రత్యేక అభిప్రాయము ప్రజలు తెలుపుతారు. విభిన్న భావాలుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌ను అల్లాహ్ తఆలా ఏ విధముగా ఐక్యము చేసినాడనగా ఒక గొలుసులో పొదిగిన అందమైన బాహ్య దృశ్యమును చూపినందుకు ప్రతి వ్యక్తి అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచు కీర్తించును. ఇందుకు మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపడంతో పాటు ఎమ్.టి.ఏ. కార్యకర్తలకు కూడ కృతజ్ఞతలు తెలుపవలెను. అల్లాహ్ తఆలా వారందరికి సత్ఫలితము నొసంగుగాక!

ఇదే విధముగా వివిధ శాఖలలో పని చేయు కార్యకర్తలున్నారు. సభలో ఉచిత సేవలందిస్తారు, అతిథులకు రాత్రింబవళ్లు సేవలు చేస్తారు. ఇప్పుడు వీరి సంఖ్య వేలకు చేరినది. వీరిలో పురుషులు, స్త్రీలు, నవయుకులు, యువతులు, బాల బాలికలున్నారు. ఎటువంటి స్ఫూర్తితో పని చేయుదురనగా అది నేడు కేవలం అహ్మదియ్యా జమాఅత్‌లో మాత్రమే కనిపించును. కనుక పాల్గొన్న వారందరు ఈ సేవకులకు కృతజ్ఞతలు తెలుపవలెను.

ఇదే విధముగా పాల్గొన్నవారు కూడ తమ ప్రవర్తనతో మంచి ప్రభావము అతిథులపై వేస్తారు. తరువాత అతిథులు ఆ విషయమును తెలుపుతారు. వివిధ దేశముల నుండి వచ్చిన అతిథుల అభిప్రయములను నేనిప్పుడు తెలుపుతాను. తద్వారా సభలోని శుభకరమైన ఈ విషయము కూడ మనకు తెలియును. ఇలా అల్లాహ్ తఆలాకు మరింతగా కృతజ్ఞతలు తెలుపు అవకాశములు లభించవచ్చును. తమ స్థితులను మెరుగుపరచుకొనుటకు మనము దృష్టి సారించవచ్చును.

ఒక ముస్లిం అరబి వంశీకులైన మిత్రులు ఖాలిద్ మియాద్ గారు రెడ్‌క్రాస్ సంస్థలో పని చేస్తారు. వారీ సంవత్సరం జర్మనీ సభలో పాల్గొన్నారు. తమ అభిప్రాయములను తెలుపుచు వారిట్లనిరి. ముస్లిమేతరులైన నా మిత్రులు ఇస్లాంలో చెలరేగుచున్న ద్వేషము, వివాదముల వలన చేసే ఆరోపణల గురించి నేను ఇస్లాం తరపున మాట్లాడలేకపోయేవాన్ని. నేటీ సభలోని ఈ జమాఅత్ పరస్పర ఐక్యత, ప్రేమానురాగము, సోదరభావమును చూచి, మీ ప్రజలలో ఖలీఫా పట్ల గల ప్రేమాభిమానము, విధేయతను చూచి నా తల గర్వముతో పైకి లేచినది. పరస్పరం శాంతి, గట్టి ఏర్పాట్లతో కూడిన ఒక జమాఅత్‌ను నేను నా కనులతో చూశాను. మీ ఉదాహరణను ముస్లిమేతరులైన నా మిత్రులకు తెలిపి ఇస్లాంపై చేయబడుచున్న విమర్శలకు సమాధానము ఇవ్వగలను.

సభలో పాల్గొనిన ఒక జర్మన్ మిత్రులు మషాయిల్ ఫీచర్ గారిట్లు తెలిపిరి. అహ్మదీయులు శాంతిని

కాంక్షించేవారని ఈ సభలో పాల్గొనక ముందు నేను పత్రికలలో చదివేవాన్ని. కాని శాంతిని ఇంకా ఎందరో ప్రకటిస్తారనే ఆలోచన నా మనసులో కలిగేది. నేనిక్కడికి వచ్చి స్వయాన నా కనులతో తిలకించాను. ఇంత పెద్ద సభ ఇంతటి శాంతితో జరగడం ఆశ్యకరమైన విషయము. వాస్తవానికి ఐదు వందల మంది గుమికూడిన చోట వివాదములు ఏర్పడును. నేను మీ సభలో పాల్గొని, మీ శాంతియుత వాతావరణమును చూచి శాంతి పట్ల మీ ప్రకటనను ధృవీకరించుచున్నాను.

దక్షిణ అమెరికాకు చెందిన ఒక మహిళ మారియ జోజె గారిట్లనిరి. నేనిక్కడికి వచ్చి ఇన్ని జాతులు, వంశములు, రంగుల ప్రజలు ఐక్యతతో యుంటున్నను నలు వైపుల శాంతి, ప్రశాంతత వాతావరణమును చూచి ఆశ్చర్యానికి లోనైనాను. అందరూ సంతృప్తిగా యున్నారు. ఎవరికి భయము లేదు. ఇటువంటి శాంతియుత సభలో పాల్గొనడం నా కొరకు ఒక క్రొత్త అనుభవము. బర్లిన్‌నకు తిరిగి వెళ్లిన తరువాత అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ను సంప్రదించి ఈ జమాఅత్ పట్ల సంబంధమును మరింత దృఢపరచుకోవాలని నేను కోరుకుంటున్నాను. మీలో చేరినందుకు నాకు హృదయపూర్వక సంతృప్తి కలిగినది. మెసిడోనియాకు చెందిన ఒక సోషల్ వెల్ఫేర్ సంస్థలో సేవలందించే ముగ్గురు మహిళలు వచ్చియుండిరి. ఒకరిట్లనిరి. మీ సభ్యులను, మీ బోధనలను, మీ నాయకత్వమును మేము తిలకించాము. అక్కడి ముస్లిములకు మీ పరిచయం చేయాలనే భావనతో మేము తిరిగిపోవుచున్నాము. ఈ జమాఅత్, దీని సభలు ఇతర ముస్లిముల కొరకు ఆదర్శము. ఇటువంటి శాంతియుత బోధన, ఇటువంటి క్రమశిక్షణ గల జమాఅత్ అంతర్జాతీయ స్థాయిలో ముస్లిములకు ప్రాతినిధ్యము వహించదగ్గది.

నేటోవియా నుండి వచ్చిన ఒక జర్నలిస్టు మహిళ ఆగస్టిన్ గారిట్లు వ్రాసిరి. గత 6 మాసాల నుండి ఇస్లాంలో గల వర్గముల గురించి నేనొక ప్రాజెక్టులో పని చేయుచున్నాను. ఇందుకు నేను ఇస్తాంబుల్ వెళ్లియుంటిని. అక్కడ వివిధ ఇస్లామీయ వర్గములను సంప్రదించియుంటిని. కాని ఇక్కడ అహ్మదియ్య జమాఅత్ ఇమామ్‌ను చూచిన తరువాత నా హృదయములో ఏర్పడిన భావాలను తెలుపుటకు నా వద్ద పదములు లేవు.

నెటోవియా నుండి ఖుర్తుబా విశ్వవిద్యాలయములో ప్రొఫెసరైన లోలి డయాస్ అను మహిళ సభలో పాల్గొని తమ అభిప్రాయములను తెలుపుచు ఇట్లు వ్రాసిరి. నేను జీవితములో మొదటిసారి ముస్లిముల ఇంత పెద్ద సభలో పాల్గొన్నాను. నేను అహ్మదియ్య జమాఅత్ ఇమామ్‌ను మొదటిసారి దగ్గరి నుండి చూచినప్పుడు నాకొక విచిత్రమైన అనుభవము ఎదురైనది. ఆ క్షణం నాకు జీవితాంతం గుర్తుండిపోవును.

ఈ సంవత్సరం బోసిన్యా నుండి 46 మంది సభ్యుల బృందము సభలో పాల్గొనెను. వారిలో 18 మంది అహ్మదీయులండిరి. మిగతా 28 మంది ప్రచారము పొందుచున్న మిత్రులు. ఒక అతిథురాలు యాస్మీన్ గారిట్లనిరి. సభకు ఇంత పెద్ద ఎత్తున చేసిన ఏర్పాట్లను చూచి వీరెటువంటి ప్రజలని నాకు ఆశ్చర్యము కలిగినది. సభలోని అన్ని ఏర్పాట్లలో నాకెక్కడ లోపము కనిపించలేదు.

బోసిన్యాలోని రోమన్ కమ్యూనిటికి చెందిన ప్రఖ్యాత రాజకీయ నాయకులు మేధావిగా గుర్తింపు పొందిన, టోత్లా నగర కౌన్సిలర్ అయిన మరో అతిథి నజాత్ గారిట్లనిరి. సభ ఏర్పాట్లన్ని ఎంతో మెరుగ్గా చేయబడినవి. నేనింతకుముందు ఇటువంటి ఏ కార్యక్రమములో పాల్గొనలేదు. ఈ సభ నా కొరకు ఎన్నో రకాలుగా గుణపాఠమైనది. సేవకులను చూచి వీరు గట్టి విశ్వాసులు, వీరి మాటుల, చేతలు ఒకే రకంగా యుండడమే వీరి ప్రగతి రహస్యమని, వీరిలో ఈ స్థితి ఏర్పాటు కావడానికి కారణం వీరు ఖిలాఫత్‌తో ముడిపడియుండడమేనని నాకు తెలిసినది.

మరో అహ్మదియేతర మిత్రులు మాహిర్ గారు తమ సతీమణితో కలిసి స్వంత ఖర్చులతో సభలో పాల్గొనిరి. వారిట్లనిరి. అతిథులకు ఎలా సేవలందించారో, ఎంత ఆప్యాయతతో ప్రజలు కలిశారో చూచిన తరువాత క్రింద పడుకోబెట్టినా, తినుటకు ఎండిపోయిన రొట్టె ఇచ్చినా మాకెలాంటి అభ్యంతరముండదని నేను తెలుపుచున్నాను. ఎందుకనగా మాకిక్కడ లభించిన ప్రేమానురాగము ప్రపంచములో మరెక్కడా లభించదు.

మొదటి సారి సభలో పాల్గొన్న ఒక అతిథి అమీర్ గారిపై సభ వాతావరణము చాలా అనుకూల ప్రభావము చూపెను. వారిట్లనిరి. నేను నా హృదయ స్థితిని చెప్పలేకపోతున్నాను. ఈ విషయములను కేవలం భావించవచ్చును. కనుక ఈ స్వర్గసీమలో ప్రతి ఒక్కరు కొన్ని రోజులను గడపవలెను. తద్వారా నిజమైన స్వర్గము గురించి అతనికి

నమ్మకము కలుగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ సంవత్సరం బల్గారియా నుండి 52 మందితో కూడిన ఒక బృందము సభలో పాల్గొనెను. వీరిలో 20 మంది అహ్మదీయులుండగా మిగతా వారు అహ్మదియేతరులు. ఈ బృందంలో వ్యాపారులు, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు, సామాన్య జీవితము గడిపే సభ్యులు కూడ యుండిరి. ఒక మహిళ నౌవాసి ఇట్లనిరి. మానవుడు తన జీవితమును మార్చుకోదలచినచో సభకు రావలెను. నేనిక్కడ ఎంతో నేర్చుకున్నాను. కాని రెండు విషయములను తప్పక చెప్పదలచితిని. ఒకటమేనగా ఇక్కడ ఆప్యాయత బోధించబడును, రెండవది పరస్పరం ఎలా గౌరవించుకోవాలో నేర్పబడును.

బల్గారియా బృందములోని ఒక అతిథి ఫఫిక్‌వానిల్ గారిట్లనిరి. శాంతిని నేర్పువారు, గౌరవించువారు, ప్రపంచమును స్వర్గముగా మార్చదలచినవారు అహ్మదీయులు మాత్రమే. ఇక్కడ జీవిత కాంతి లభించుట నిజమే. ఆ కాంతి మానవునికి జీవితమును ప్రసాదించును. నిజమైన ఇస్లాం అహ్మదియ్యతేనని, వీరే ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయుచున్నారని నేను జీవితాంతం ప్రజలందరికి తెలుపెదను.

మరో క్రైస్తవ మహిళ ఇట్లనిరి. సభ ఒక మహిమ. ఖుత్బా జుమా నన్ను చాలా ప్రభావితం చేసెను. మానవునితో ఆప్యాయత, క్షమాగుణం, ఒకరు మరొకరికి సహాయపడడం, ఒకరి తప్పును ఇతరుల ముందు ప్రస్థావించక పోవడమే కాక అతని కొరకు దుఆ చేయడం అను బోధనలను ఖలీఫా బోధించిరి. నేడు ప్రపంచమంతా మీరీ పిలుపును వినుగాక! ప్రపంచము సన్మార్గములో పయనించదలచినచో ఈ పిలుపులను వినవలసినదే. మీ బోధనలను నమ్మవలసినదే.

మెసిడోనియా నుండి 65 మంది సభ్యుల బృందము సభలో పాల్గొనెను. వీరిలో 4 వివిధ టెవిజివన్ చానళ్ల కు చెందిన ఐదుగురు ప్రతినిధులు కూడ యుండిరి. ముగ్గురు వివిధ ప్రాంతీయ టి.వి. ప్రదినిధులు కూడ యుండిరి. ఒక జాతీయ టెలివిజన్ ప్రతినిధి కూడ యుండెను. జర్నలిస్టులు వార్షిక సభను రికార్డింగ్ చేశారు. వివిధ వ్యక్తులను ఇంటర్‌వ్యూ చేశారు. 28 నాడు వారు నాతో భేటి అయినారు. మేము చేసిన ఈ రికార్డింగ్‌ను ఒక డాక్యుమెంటరీ రూపంలో చూపుతాము. వీరిలో 32 మంది క్రైస్తవ మిత్రులు యుండగా 23 మంది అహ్మదీయులు, 10 మంది అహ్మదియేతర మిత్రులుండిరి. చివరి రోజు ఒకరు బైఅత్ కూడ చేసిరి.

మెసిడోనియా నుండి వచ్చిన ఒక మహిళా అతిథురాలు ఇట్లనిరి. ఖలీఫా ఉపన్యాసములు నన్నెంతగానో ప్రభావితం చేసెను. ఇస్లాం అసలు ఉద్దేశము శాంతియే యుద్ధము కాదని ఈ ఉపన్యాసముతో నాకు తెలిసినది. మనమీ బోధనను ఆచరించినచో యుద్ధము సంభవించకుండానే ప్రపంచములో శాంతి, ఆప్యాయత ఏర్పడును. స్త్రీల హక్కుల గురించి వారు ఎంతగానో మంచిగా మాట్లాడారు. బైఅత్ కార్యక్రమము కూడ నన్నెంతగానో ప్రభావితం చేసెను. సమయము నలిచిపోయినట్లు నేను భావించితిని.

మెసిడోనియా నుండి వచ్చిన టి.వి. జర్నలిస్టు అయిన మరో మహిళా అతిథురాలు ఇట్లనిరి. ఇస్లాం గురించి సభ నాకు క్రొత్త కోణాలను తెలిపెను. ఒకప్పుడు ఇస్లాం అను పదము నా కొరకు నిషిద్ధ మైపోయెను. ఇస్లాం గురించి నాకు క్రొత్త పరిచయమయ్యెను. ఒక జర్నలిస్టుగా నూతన అనుభవము పొందినందుకు నేను మీకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. వీరు నాతో భేటి అయిరి. అహ్మదియ్యా జమాఅత్ ఇమామ్ అన్ని సమాధానాలతో నేను సంతృప్తి పొందియుంటిని. వారు నాకు క్రొత్త దశానిర్దేశం చేశారు. నూతన ఆకాశము చూపిరి. నేనిప్పుడు ఇస్లాం నిజమైన చిత్రమును చూచితినని అనిరి.

వివిధ దేశముల నుండి వచ్చిన అతిథుల విశ్వాసభరిత అభిప్రాయములను హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తెలిపిన తరువాత ఇట్లనిరి. జర్మనీలో గత 2,3 సంవత్సరముల నుండి బైఅత్ కార్యక్రమము కూడ జరుగుచున్నది. ఈ సంవత్సరం సభ సందర్భమున 11 దేశముల నుండి వచ్చిన 33 మంది బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. వీరిలో అల్బానియా, గేంబియా, ఘానా, జర్మనీ, ఇరాక్, యమన్, మరాకిష్, ఫలస్తీన్, సీరియా, తుర్కీ, నెథూవీనియా నుండి వచ్చిన వ్యక్తులుండిరి.

సభ గురించి కొన్ని అభిప్రాయములను నేను తెలిపినాను. అల్లాహ్ తఆలా కృపానుసారము జల్స (సభ)

అనేకుల మనసులకు స్పష్టత కలిగించును, చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేయును. ఇస్లాం నిజమైన చిత్రమును ప్రజలకు చూపించును. ఈ శుభములను అల్లాహ్ తఆలా ఎల్లకాలం కొనసాగించుగాక!

మీడియా కవరేజ్ ప్రకారము మొదటి రోజు జుమా తరువాత నాతో ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగెను. ఇందులో జాతీయ, అంతర్జాతీయ మీడియా పాల్గొనెను. అంతర్జాతీయ మీడియాలో ఇటలీ, మెసిడోనియా, ఆస్ట్రేలియా, బ్రాజీల్, బెల్జియమ్ టి.వి., పత్రికల ప్రతినిధులు యుండిరి. జాతీయ స్థాయిలో జర్మనీలోని 4 టి.వి. స్టేషన్, ముగ్గురు ప్రింట్ మీడియా ప్రతినిధులు యుండిరి. ప్రాంతీయ స్థాయిలో ఎన్.టి.వి. ఒక రేడియో, నలుగురు ప్రింట్ మీడియా ప్రతినిధులు యుండిరి.

మొత్తమ్మీద జర్మనీ వార్షిక సభ మూడు రోజుల కవరేజ్ చేసిరి. నివేదిక అనుసారము 5 టి.వి. చానల్స్, 3 రేడియో చానల్స్, 61 పత్రికలతో పాటు ఇతర ప్రింట్ మీడియా ద్వారా 5 కోట్ల 92 లక్షల మందికి పైగా సందేశమందెను. ఇదే కాక అంతర్జాతీయ మీడియాలో వచ్చే వారం వరకు కవరేజ్ లభించే అవకాశమున్నది. ఇంకా అల్ ఇస్లాం వెబ్ సైట్ ద్వారా కూడ సభ కార్యక్రమాలు జర్మనీ స్టూడియో ద్వారా అప్‌లోడ్ చేయబడెను. సోషల్ మీడియా ద్వారా కూడ సభ కవరేజ్ అయ్యెను. ఫేస్ బుక్ ద్వారా 32 పోస్టులు ముద్రించబడెను. వాటిని 4 లక్షల 20 వేల మంది తిలకించిరి. 36 వేల మంది పోస్ట్‌ను ఇష్టపడ్డారు. దీని గురించి తమ అభిప్రాయములను తెలిపారు. ఇదే విధముగా ట్విటర్ ద్వారా కూడ సభను 5 లక్షల 36 వేల మంది సభ ట్వీట్‌లను తిలకించిరి. 5వేల 8 వందల మంది రిట్వీట్ కూడ చేశారు.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ పర్యటనలో అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక మస్జిద్ ప్రారంభించు అనుగ్రహము లభించెను. దీని మంచి ప్రభావము కూడ అతిథులపై పడెను. ఇస్లాం జర్మనీలో వ్యాపింపచవలెనని వారు స్పష్టముగా అభిప్రాయపడిరి. ఈ వేడుక కవరేజ్ కూడ చాలా మంచిగా అయినది. రెండు టి.వి. చానళ్ళు, రెండు పత్రికల ప్రతినిధులు వచ్చియుండిరి. తద్వారా పదహారున్నల లక్షల మంది వరకు ఇస్లాం సందేశమందెను. భవిష్యత్తులో ఇంతకు మించి ఇస్లాం సందేశము అందించే అనుగ్రహము అల్లాహ్ తఆలా జర్మనీ ప్రజలకు కలిగించుగాక! ఇప్పుడు ఏర్పడిన పరిచయమును వారింకా వ్యాపింపజేయవలెను.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................